
GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 26-2-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



2లో

# కల్యాణం.. కమనీయం

- వైభవంగా శ్రీలక్ష్మీనారసింహుడి వివాహ మహోత్సవ వేడుక
- రాత్రి 10:10 గంటలకు ప్రారంభమైన వివాహ తంతు.. 12:11 గంటలకు మాంగల్యధారణ
- శ్రీరామాలంకార సేవలో హనుమంత వాహనంపై ఊరేగిన స్వామివారు

యాదగిరి కొండపై పంచనారసింహ రూపాల్లో వెలిసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశేష ఘట్టం బుధవారం పాంచరాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా జరిగింది. లక్ష్మీనరసింహస్వామివారి తిరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదేవుడితో మహాలక్ష్మీ అమ్మవారి కమనీయ కల్యాణోత్సవ పర్వాలను భక్తజనులు కనులారా వీక్షించి తరించారు. యాదగిరిగుట్ట కొండ గుహలో వెలిసిన భక్తజన బాంధవుడు యాదగిరీశుడి కల్యాణమహోత్సవ పర్వాలు రాత్రి 10:10 గంటలకు స్వయంభూ ప్రధానాలయ ఉత్తర మాడ వీధుల్లో నెలకొల్పిన ప్రత్యేక కల్యాణ వేదికపై వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య కల్యాణ తంతు అత్యంత వైభవంగా సాగింది.

# వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్.. రేపు ఖమ్మం పర్యటన

- ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం.. బాధితులను పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి
- పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'..
- పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం..
- ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

5లో

# అర్రైవ్ అలైవ్.. రోడ్డు భద్రతపై అవగాహన

- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.. నిర్లక్ష్య డ్రైవింగ్‌కు స్వస్తి పలుకుదాం..
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

6లో

# కల్యాణం.. కమనీయం



ముక్కోటి దేవతలు అహుతులుగా, చతుర్ముఖ బ్రహ్మాది దేవతల సమక్షంలో దేవ దేవుడు యాదగిరి నృసింహస్వామి లోక కల్యాణార్థం సముద్ర తనయ మహాలక్ష్మీ అమ్మవారి మెడలో రాత్రి 12:11 గంటల సింహాలగ్న సుముహూర్త శుభ ఘడియల్లో మాంగల్యధారణ చేశారు. పట్టువస్త్రాలు, స్వర్ణ, వజ్రవైఢూరాలు, ముత్యాల ఆభరణాలతో నవవరుడిగా అలంకృతుడైన నరసింహస్వామి గజ వాహనంపై మండపానికి ఊరేగింపుగా రాగా, భక్తజన కోటికి సకల సంపదలను ప్రసాదించే మహాలక్ష్మీ అమ్మవారు పుష్పాలపల్లకిలో ఉత్తర మాడవీధుల్లో నిర్మించిన బ్రహ్మోత్సవ మండపంలోని కల్యాణ వేదికకు తీసుకువచ్చారు. భక్త జనుల జయజయ ధ్వానాలు, ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, పారాయణం దారులు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా మండల వేదిక వద్దకు చేరిన స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను కల్యాణమండపంపై అధిష్టింపజేశారు. లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వేడుకలను పాంచారాత్రగమశాస్త్రం రీతిలో దేవతల సైన్యాధ్యక్షుడు విష్వక్సేనుడికి తొలిపూజలతో శ్రీకారం చుట్టారు. స్వామి, అమ్మవార్లకు రక్షాసూత్రధారణ చేసిన అర్చకులు వేద ప్రాశస్త్యమైన మంత్రోచ్ఛరణలతో స్వామివారికి యజ్ఞోపవీత ధారణ తంతు నిర్వహించారు. దేవదేవుడు నరసింహస్వామి.. లక్ష్మీ అమ్మవారి తండ్రి సముద్రుడు పాదప్రక్షాళన చేసిన అనంతరం కన్యాదాన తంతును చేపట్టారు. వధూవరులు నరసింహస్వామి, మహాలక్ష్మీ అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ఆలంకరించే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవాన్ని ప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామిని శ్రీరామ అలంకరణలో తీర్చిదిద్ది హనుమంత వాహనంపై వేదమంత్ర పఠనాలు, మంగవాయిద్యాల మధ్య ఊరేగించారు. అనంతరం రామచంద్రుడిని క్షేత్రపాలకుడైన హనుమంత వాహనంపై అధిష్టించారు. పశ్చిమ రాజగోపురం నుంచి ఉత్తర, తూర్పు, దక్షిణ మాడ వీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. జయ రామా.. జానకి రామా అంటూ జపం చేస్తూ భక్తులు తన్మయత్వం పొందారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు నారసింహుడిని శ్రీరాముడి సేవ విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఈవో



భవానీశంకర్, కలెక్టర్ హనుమంతరావు, డీఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఆలయ ప్రధానార్చకులు కాండూరి వేంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు పాల్గొన్నారు.

**కిక్కిరిసిన మాడ వీధులు**

శ్రీలక్ష్మీనరసింహస్వామివారి వైభవోత్సవ కల్యాణంలో భక్తుల రాకతో ప్రధానాలయ తిరుమాడ వీధులు కిక్కిరిపోయాయి. ఉత్తర మాడ వీధులు, క్యూ కాంప్లెక్స్ భవనంపై భాగం భక్తుల కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు వీవీఐపీ, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, కల్యాణంలో పాల్గొనే భక్తులు, సాధారణ భక్తులతో పూర్తిగా నిండిపోయాయి.

**స్వామివారి సేవలో ప్రముఖులు**

స్వామివారి తిరుకల్యాణమహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవస్థానం తరఫున ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భవానీ శంకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే మరో మంత్రి పొన్నం ప్రభాకర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవి వర్మ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ తదితరులు పాల్గొని స్వామివారి కల్యాణ తంతును వీక్షించారు.



## బాసర త్రిబుల్ ఐటీ లో మరో విద్యార్థిని ఆత్మహత్య

**ప్రేమే ప్రాణం తీసిందా**

**ప్రేమ విఫలం కావడంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని**

**బాసర (క్రైమ్ మిర్రర్):** బాసర ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న వసంత మృతి కేసులో పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. ప్రేమ వ్యవహారం విఫలమవడం తోనే వసంత ఆత్మహత్య చేసుకుందని తెలుస్తోంది. వనపర్తి జిల్లా పాంగల్ మండల అన్నారం తండాకు చెందిన వసంత.. ఖిర్యాతండాకు చెందిన గణేష్ అనే యువకుడు ఐదేళ్లుగా ప్రేమించుకున్నట్లు త్వరలోనే పెళ్లి చేసుకోవాలనుకున్నారు. ఇద్దరి సామాజిక వర్గం కూడా ఒకటే.. కానీ ఇరు కుటుంబాల్లో వీరి ప్రేమ వ్యవహారం ఇష్టం లేకపోవడంతో గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు గత రాత్రి కూడా గణేష్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు వసంత. ఇంతలోనే ఏమైందో తెలియదు కానీ.. వసంత ఫోన్‌ను బ్లాక్ చేశాడు గణేష్. వాట్సాప్‌లోను బ్లాక్ చేయడంతో మరింత మనోవేదనకు గురైంది. నేపథ్యంలో ఎంత ప్రయత్నించిన గణేష్ నుండి స్పందన లేకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని వసంత నిశ్చయించుకుంది. ఇంతలోనే గణేష్ ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం అందడంతో మరింత మనోవేదనకు గురైన వసంత చేతిని కత్తితో కట్ చేసుకుంది. అక్కడితో ఆగకుండా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గంటల వ్యవదిలోనే ప్రేమికులు ఇద్దరు చనిపోవడంతో ఇటు ట్రిపుల్ ఐటీలో అటు వనపర్తి జిల్లాలో విషాద చాయలు అలుముకున్నాయి. నువ్వు లేని లోకంలో నేను ఉండలేనంటూ ఒకరి తర్వాత ఒకరు ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. బాసర ట్రిపుల్ ఐటిలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న వసంత.. యమునా గర్ల్స్ హాస్టల్‌లో ఉంటుంది. గత రాత్రి ఓ ఫోన్ రావడంతో భయాందోళనకు గురైంది. అయితే ఆ ఫోన్ చేసింది ఎవరు.. ఎందుకు వసంత ఆత్మహత్య చేసుకుంది. ఉరి వేసుకున్న వసంత చేతిపై గాయాలు ఎందుకు ఉన్నాయి.. ఉరి వేసుకునే కంటే ముందే చేతులు, గొంతుపై గాయం చేసుకుందా.. పోలీసులు చెబుతున్న ప్రాథమిక సమాచారంలో నిజమెంత అనే విషయాలు నిగ్గు తేలాల్సి ఉంది. వసంత మృతదేహాన్ని బైంసా ఏరియా ఆస్పత్రికి తరలించగా.. లావుడ్యా గణేష్ మృతదేహాన్ని హైదరబాద్ నుండి స్వస్థలం ఖిర్యా తండాకు తరలించారు

# శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ




**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం లక్ష్యంగా చేసుకున్న దుండగులు, ఆలయ హుండీని పగులగొట్టి అందులోని నగదును దోచుకెళ్లారు. అర్ధరాత్రి సమయంలో దేవాలయంలోకి చొరబడిన దుండగులు, అత్యంత నేర్పుగా హుండీ తాళాలు పగులగొట్టి లోపల ఉన్న కానుకలను అపహరించారు. ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి హుండీ పగిలి ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆలయ కమిటీకి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఆలయ పరిసరాల్లోని సిసిటివి ఫుటేజీని పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఆలయ పూజారి ఎల్వీ శర్మ, పొనుగోటి విజయ రామారావు, చెరుకు శ్రీరామ్ గౌడ్ కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. పవిత్రమైన ఆలయంలో ఇలాంటి అపచారం జరగడంపై, స్థానిక భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలోని ఆలయాల్లో నిఘా తక్కువగా ఉన్న సమయంలో, చోరీలు జరిగిన దాఖలాలు ఉన్నాయని, భద్రత విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. దేవుడి సన్నిధిలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత విచారకరమని, పోలీసులు వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# స్వయం ఉపాధి టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన తోట రామారావు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లో మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి పొందే శిక్షణను అందించే దిశగా ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను గత కొంతకాలంగా వివిధ బ్యాచుల రూపంలో ౨== కాంప్లెక్స్ నందు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం 60 రోజుల టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను జిల్లా దీ=ా నాయకులు మాజీ కార్పొరేటర్ తోటరామారావు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట రామారావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ యాజమాన్యం మాతో సంప్రదించి మూడు డివిజన్ల (46,47,48) పరిధిలోని పేద, మధ్యతరగతి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చే విధంగా మాకు శిక్షణ కేంద్రం మీ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయగలరని అడగడం వారు అడిగిన వెంటనే అన్ని విధాలా సౌకర్యం ఉన్న మా ౨== కాంప్లెక్స్ నందు ఉన్న హాలును కేటాయించడం జరిగిందని వారు ఈ విషయంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే అనేకమంది మహిళలకు వివిధ బ్యాచుల వారీగా గత ఆరు నెలల నుంచి ఇక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. ప్రతి బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఫౌండేషన్ ధృవీకరణ పత్రాలను కూడా ఇవ్వడం జరుగుతున్నదని ఉచితంగా వారిచ్చే ఈ శిక్షణ మహిళలకు ఎంతో ఉపాధి కల్పిస్తుందని నేర్చుకున్న మహిళలకు శిక్షణతో పాటు వారి ఫౌండేషన్ లోనే ఉపాధి కల్పించే విధంగా అవకాశాలు ఇవ్వడం




చాలా సంతోషమైన విషయమని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్న ఫౌండేషన్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి 3వ బ్యాచ్ లో శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు అందుకున్న 50 మంది మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ పొందిన మహిళలతో కేక్ కట్ చేయించి వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తమకు ఎల్లప్పుడూ అండగా ఉండి శిక్షణ అందించే దిశగా శిక్షణ కేంద్రానికి అవకాశం ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న తోట రామారావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువ నాయకుడు తోట రమేష్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్,=ాజ బాబు, లింగారెడ్డి, వీరేందర్ మధు, మహేష్, రవీందర్, సత్యం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మరియు డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు బుధవారం రోజు పెద్ద అంబర్పేట్లో కోల శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.



# ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణిని సన్మానించిన 1వ వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఇటీవల మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బీజన బాలమణి భాస్కర్ ను ఆలేరు మున్సిపల్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# పరిశుభ్రతపై అవగాహన సమావేశం..

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ సర్కిల్-50 కార్యాలయంలో డీసీ బాలకృష్ణ, డిఈ రూప దేవి ఆధ్వర్యంలో 100 ఫీట్ రోడ్డు చంద్రనాయక్ తండా వీధి వ్యాపారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తప్పనిసరిగా స్వచ్ ఆటో టిప్పర్కే ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఏలు అజారుద్దీన్, సంతోష్, అంకయ్య వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ నగర పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్వో వీరాభాయి



**చౌటుప్పల్,ఫిబ్రవరి 25, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మావయ్య మోగుదాల స్వామి గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో చౌటుప్పల్ ఎమ్మార్వో వీరాభాయి బుధవారం మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో ఆర్ ఐ సుధాకర్, రామిరెడ్డి, సర్వేయర్ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, బొంగు రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికకాబడిన వార్డు మెంబర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల గురించి ఉపాధి హామీ ఏపిఓ బి రమేష్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన ఏపిఓ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోర్పిరాల గ్రామ పంచాయతీలో బుధవారం రోజు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఉపాధి హామీ ఏపిఓ బి రమేష్ పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కూలీలతో మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉంటున్నందున ప్రతి వ్యక్తి సరిపడే మంచి నీరు తెచ్చుకోవాలని సూచించారు. పనులు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. కూలీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీరివెంటా ఉపాధి హామీ టీఏ డి శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి నాగుల రాఘవేందర్, సీనియర్ మేట్ కొంతం గోపి రెడ్డి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన ఉప సర్పంచ్ అనుమంతుల రమేష్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిమ్మనగోటి అచ్చమ్మ కుటుంబానికి గ్రామ ఉపసర్పంచ్ అనుమంతుల రమేష్ 2500రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య, వడ్లకొండ ధనలక్ష్మినర్సింహా, కందుల లక్ష్మి ,బిఆర్ఎస్ జెనరల్ సెక్రటరీ గడ్డం అశోక్ ,సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, నాయకులు భాషబోయిన రాములు,మోతె యాదిరెడ్డి, కందులసంతోష్, నిమ్మనగోటి గణేష్ ,కూరెళ్ల మణికుమార్, భాషబోయిన యాదమల్లయ్య, బుర్ర జహంగీర్ ,పొన్నం మచ్చగిరి, అనమంతుల తిరుమలేష్,సత్తయ్య,మల్లయ్య, నర్సింహ,ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గట్టు బిక్షపతి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.బుధవారం రోజు ఆయన దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ 5000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ,మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి, అజీముద్దీన్,జయశ్రీ,అబ్బ సాయిలు,నాతి రాజు,వార్డు సభ్యులు,గట్టు విశాల్,బూడిద వెంకన్న,స్వామి,బిజెపి నాయకులు బొబ్బిలి ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బండారి సత్యనారాయణ, గట్టు శంకర్, కదిరి దశరథ,గట్టు ఇస్తారి, జ్ఞానేశ్వర్, విజయ్,చంద్రయ్య పరుశరాములు, రాజు, రాజేష్, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామ మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలు బలిగొన్న ఎనిమిది మంది రెడ్లపై తక్షణమే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

**ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలను బలిగొన్న ఎనిమిది మంది రెడ్లపై వెంటనే చర్యలు తీసుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆ బేబీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని ప్రధాన కూడలి భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు సెంటర్లో బేబీ మౌనికకు నివాళు లర్పించిన అనంతరం క్రొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టడం ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ, బీసి బలహీన వర్గాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బలహీన వర్గాల ప్రజల పైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోవటానికి ఈ సంఘటన పరాకాష్టగా మిగులుతుందని కోదాడలో కర్ల రాజేష్ లాకప్ డెత్ సంఘటన మొదలుకొని నేటి వరకు అనేక హత్యలు అత్యాచారాల దాడుల్లో దౌర్జన్యాలకు అగ్రకుల అహంకారుల దుర్మార్గాలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం మిగిలిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పందించి మౌనిక ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులపై వెంటనే చర్యలు చేపట్టే విధంగా పోలీస్ శాఖను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేసినారు.కొమ్మెర గ్రామం మల్లన్న జాతరలో కుల వివక్షతకు గురై రెండు నెలలు నిండని పసిపాప ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులను అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించేంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చివరకు అంటూ పోరాడుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు మెంబర్ గట్టు విశాల్, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,ప్రజా సంఘాల నాయకులు పైళ్ల గోపాల్ రెడ్డి, ఎమ్మార్పీయస్, ఎంఎస్పీ, బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ఎలగందుల విజయ్ పద్మశాలి, బాబు రజక,శిగ మల్లేష్ గౌడ్, భట్టు సైదులు మాదిగ,బూడిద వెంకన్న గౌడ్, మహేష్, ముప్పిడి పరుశరామ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం కనులు పండుగగా అంగరంగ వైభవంగా పివిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రతికంఠం పావని కోటేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ రహీం,యంఇఓ కొత్త మహాదేవ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో యాజమాన్యం ఉత్తమ పాఠశాలను నడుపుతున్నారని అభినందించారు.విద్యార్థులకు ధృవపత్రాలను బహుమతులు అందచేసారు.పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చక్కనైన విద్య నందిస్తున్నామని విద్యార్థులు తల్లిదండ్రులు సహకరిస్తున్నారని అభినందించారు.ఉదయం 11-00 గం.లకు ప్రారంభమైన ఉత్సవం 6-00 గం.ల వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పి.హేమలత రాజు, కరస్పాండెంట్ శతన్ రాజు మాజీ ఎంపిటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మొదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాలె మల్లేశ్, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, రుక్మిణి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంకితభావానికి ప్రతీక టీచర్ బుచ్చమ్మ

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా సేవలందించిన బుచ్చమ్మ బుధవారం రోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి హాజరై బుచ్చమ్మ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో బుచ్చమ్మ అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన కొనియాడారు. ఆమె బోధన ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల ప్రేమ, క్రమశిక్షణ, అంకితభావం ఆమె వ్యక్తిత్వానికి ప్రతీకలని అన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమేనని, భవిష్యత్తులో వారి సేవలు విద్యార్థులకు మరియు కడ్తాల్ పాఠశాలలకు ఎల్లప్పుడూ అందించాలని కోరారు. పదవీవిరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య,ఉపాధ్యాయ సంఘం నాయకులు గోపాల్ నాయక్,ఉపాధ్యాయులు రాధాకృష్ణ రెడ్డి, మల్లయ్య, ధనుంజయ గౌడ్, ఇంద్రా రెడ్డి,కౌసల్య,శ్వేతమాధురి,పద్మమ్మ, భాగ్యమ్మ,సంగీత గ్రామస్తులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొని బుచ్చమ్మ కు అభినందనలు తెలిపారు.



# నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ సర్కార్

- పుర కౌన్సిలర్ నాజియా మక్బూల్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరుతోందని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుడు దస్తీ ఈదన్నకు రెండవ విడత బిల్లు మంజూరు, మత్తమల్ల అలివేలుకు చివరి బిల్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 18వ వార్డులో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ విజయ్, కాలనీవాసులు హాజి, ఆమెర్, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి అకాల మరణం

- అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

**మట్టిగూడ(క్రైమ్ మిర్రర్):-** స్నేహం అంటే కేవలం కలిసి ఆడుకోవడం, చదువుకోవడం మాత్రమే కాదు.. కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలబడటమని, ఇందుర్తి గ్రామానికి చెందిన విద్యార్థులు నిరూపించారు. ఇటీవల ఇందుర్తి గ్రామానికి చెందిన నామ రమేష్ అకాల మరణం చెందడంతో, ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తన చిన్ననాటి మిత్రుడి మరణవార్త విని చలించిపోయిన, ఏరుకొండ అబ్బయ్య, ఎలాగైనా రమేష్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. వెంటనే తన తోటి క్లాస్‌మేట్స్ అందరికీ, ఫోన్ చేసి విషయం వివరించారు. మిత్రబృందం అబ్బయ్య పిలుపునకు స్నేహితులందరూ సానుకూలంగా స్పందించారు. ఒకరినొకరు సంప్రదించుకుని తమ వంతు సహాయంగా, 42వేల రూపాయల నగదును సేకరించారు. ఈ మొత్తాన్ని బుధవారం, మరణించిన రమేష్ కుటుంబ సభ్యులకు నగదు అందజేసి వారికి ధైర్యం చెప్పారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన ఈ మిత్రబృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఆపదలో ఉన్నప్పుడు తోటి స్నేహితులు చూపిన ఈ చొరవ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఏరుకొండ అబ్బయ్యతో పాటు, ఎస్. జంగయ్య, యజ్ఞచారి, జి. రాజు, పి. రఘు, వినోద, ఉషారాణి, రమ్య, రజిని, రమేష్, వి. శ్రీశైలం, పాపచారి, యాదమ్మ, బి.సైదులు, ఎల్. ప్రభాకర్ చారి, నర్సింహా, సబిత, కె. కృష్ణ, సిహెచ్ అరుణ, నిర్మల, ఎల్. విజయ్ కుమార్ ముందుకు వచ్చి సహాయం అందించారు.



# వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్.. రేపు ఖమ్మం పర్యటన

- ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం.. బాధితులను పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి
- పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'..
- పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం..
- ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శించింది. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో (యథాతథ స్థితి) ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి,




ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. రేపటి కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించిన ఎస్పీ పవార్

- పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ సెక్షన్ 163 అమలు
- పట్టణంలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేత

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి 18 మార్చి 2026 వరకు నిర్వహించనున్న, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది డ్యూటీలను స్వయంగా పరిశీలించారు. పరీక్షల పారదర్శకతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్),సెక్షన్ 163 అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా, తిరగడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర అనధికార కార్యకలాపాలు నిర్వహించరాదని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో సంబంధిత సెంటర్లను మూసివేయించేలా, చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్, వస్తువులు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విద్యార్థులు నిబంధనలు కచ్చితంగా పాటించి, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులను కానీ, కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరీక్షల కాలమంతా ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు, మొబైల్ పెట్రోలింగ్ లతో, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు, పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.





# ఎదులాపురం వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కలిసిన గ్రానైట్ మార్కర్స్ అండ్ యూనియన్ సభ్యులు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** మంచి వ్యక్తి తండ్రికి తగ్గ తనయుడు ప్రజల కోసం పాటుపడే వ్యక్తి గ్రానైట్ అనుబంధమైన వ్యక్తి గ్రానైట్ సమస్యలపై పోరాడే వ్యక్తి మంచి గుణం ఉన్న వ్యక్తి అందర్నీ కలుపుకుపోయే వ్యక్తి ఈరోజు ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ గౌరవ ప్రెసిడెంట్ గారి ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా వాళ్ల స్వగ్రామం కలిసి సన్మానం. చేయడం జరిగినది పలు సమస్యలు వల దృష్టికి తీసుకెళ్లడం జరిగిన మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని మాటేయటం జరిగినది మున్సిపల్ వైస్ చైర్మన్ గారు తమ్మినేని నవీన్ గారు కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా గారు వైస్ ప్రెసిడెంట్ గిరి గారు మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం గారు సెక్రటరీ జానీ గారు ట్రెజరర్ టు రామ్మూర్తి గారు జాయింట్ సెక్రెటరీ నరసింహారావు గారు ఈసీ మెంబర్ వడ్లకొండ శీను గారు పాల్గొనడం జరిగినది.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పేరుకుపోయిన చెత్తచెదారాలు

- పొంగిపోర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ
- పట్టించుకోని అధికారులు, సిబ్బంది

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రారంభించింది. ఇందులో భాగంగా పలు కళాశాలల్లో విద్యార్థులకు సెంటర్లను కేటాయించారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడ డివిజన్‌లోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో పలువురి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వచ్చారు. కానీ ఇక్కడకు రాగానే విద్యార్థులు వారి తల్లిదండ్రులు అవాక్కైయ్యారు. ఎందుకంటే కళాశాలలోని ప్రవేశించేందుకు వెళ్లే ప్రధాన మార్గం పూర్తిగా దుర్గంధభరితంగా ఉంది. పక్కనే చెత్తచెదారాలు గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయి. అలాగే డ్రైనేజీ వ్యవస్థ గేటు ముందు నుంచి పరవళ్లు తొక్కుతుంది. కనీసం కళాశాలోకి వెళ్లేందుకు సైతం వీలు లేకుండా మారిపోయింది. దీంతో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు దుర్వాసన కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద కనీస ఏర్పాట్లు చేయకపోవడం పట్ల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాలల నిర్వహణపై విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది చొరవ తీసుకొని పేరుకుపోతున్న చెత్తచెదారాలను తొలగించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి వెల్లడిస్తున్నారు.



# అరైవ్ అలైవ్.. రోడ్డు భద్రతపై అవగాహన

- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.. నిర్లక్ష్య డ్రైవింగ్‌కు స్వస్తి పలుకుదాం..
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల్లో రోడ్డు భద్రతపై, అవగాహన పెంపొందించేందుకు, తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో, విస్తృత అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా, ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం, అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో, నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం సమీప చూపు, కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి, పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుందని, ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా, కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిభిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్, ఇతర వాహనదారులు హాజరై, పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి, ఆరోగ్య శిభిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ, ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను అవగాహన లోపం వల్ల, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి, కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే, ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో, నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను, ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని, సురక్షిత ప్రయాణంసంతోషకర గమ్యం అనే లక్ష్యంతో, అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్బి సీఐ రాము, మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై కృష్ణ, డిటిఅర్బి రిటైర్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, మండల ఏంపిడిఓ, ఏంఆర్ఓ, వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 43 కోట్ల ధాన్యం కుంభకోణం.. దంపతుల అరెస్ట్

**నల్లగొండ నిఘా ప్రతినిది. (క్రైమ్ మిర్రర్):-** ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి, ప్రభుత్వ ఖజానాకు సుమారు 43 కోట్ల మేర గండి కొట్టిన, భారీ కుంభకోణాన్ని నల్లగొండ పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులైన దంపతులను, బుధవారం నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్, నల్లగొండ జిల్లా మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుతో, ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. 2022-23 రబీ సీజన్‌లో జిల్లాలోని మూడు ప్రధాన రైస్ మిల్లుల ద్వారా, ఈ అక్రమాలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సుమాంజలి పార్ బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ అర్జాల బావి 22 కోట్ల నష్టం, వరలక్ష్మి పార్ బాయిల్డ్ మిల్ (చిట్యాల) 19.33 కోట్ల నష్టం, మనోహర ఆగ్రో ఫుడ్ ప్రాడక్ట్స్ (మునుగోడు)1.47 కోట్ల ప్రభుత్వ నష్టం జరిగిందని వెల్లడించారు. మొత్తంగా 13,170 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని, మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి తిరిగి ఇవ్వకుండా, నిందితులు ప్రైవేటుగా విక్రయించి సొమ్ము చేసుకున్నారని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని రవీంద్ర నగర్‌కు చెందిన కందుకూరి మహేందర్ (65), అతని భార్య కందుకూరి పద్మ, (57)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని దోమలపల్లి గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుండి:1,09,000 నగదుతో పాటు, మూడు సెల్ ఫోన్లు,ఒక బెలెనో కారు, స్వాధీనం చేసుకున్నారు.

## నేర విధానం

నిందితులు ప్రభుత్వంతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకుని, ఐకేపీ, పీఏసీఎస్, కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. అయితే నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి బియ్యం అప్పగించకుండా, ఆ ధాన్యాన్ని నల్లబజారులో విక్రయించి ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేశారు. పరారీలో మరో ఐదుగురు ఈ కేసులో ప్రధాన పాత్రధారులైన మాశెట్టి రాధా కృష్ణ, మేడమ్ కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్, కందుకూరి రవి కుమార్, బూరుగు బాలకృష్ణ పరారీలో ఉన్నారని తెలిపారు. వీరి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన డీఎస్పీ కె.శివరాం రెడ్డి, సీఐలు రాఘవరావు, నాగరాజు, ఎస్ఐ సైదాబాబుతో పాటు, సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.



# డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి

- అకాడమీ ఎదుట బైఠాయించిన డెస్క్ జర్నలిస్టులు

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్):** డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల సంఖ్యను పెంచాలని, అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ జరిగింది. అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), టీయూడబ్ల్యూజే-143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని, రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం 23 వేల అక్రెడిటేషన్ కార్డులిస్తే ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిందని, అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ, ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని మామిడి




సోమయ్య డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే-143 కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ, అక్రెడిటేషన్ల మంజూరులో వివక్ష తగదని, జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణ, వెంకటేష్, మహిళా జర్నలిస్టు పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం సమర్పించారు.

# ప్రజల హక్కులను ఎమ్మెల్యే పరిరక్షిస్తున్నారు.

- ఇన్నేళ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అవంతరాలు..
- అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేపై చౌకబార్ మాటలు మాట్లాడడం సరైంది కాదు...
- విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రజల హక్కులను పరిరక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడిన మాటలు అన్నీ వెనక్కి తీసుకోవాలని, పెబ్బేరు సంత ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిమాండ్ చేశారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శరవందలు మాట్లాడుతూ.... ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత పెబ్బేరు ప్రజలకు జీవనోపాధి గా ఆసరాగా నిలుస్తున్న సంతను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంతను కబ్జా చేసే కుట్రలు చేయడం వల్ల ఆటంకాలు ఎదురయ్యాయి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని, పెబ్బేరు సంత స్థలాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనుచరుడికి కట్ట పెట్టేందుకు కుట్రలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చేసిన భూ కబ్జా విషయాలపై ప్రజలకు తెలియచెప్పిన ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పై అసభ్య పదజాలం తో మాట్లాడడం ఎంతవరకు సమంజసంమన్నారు. ప్రజల కోసం అండగా ఉంటూ ప్రజల పక్షిపాతిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు




సహించబోమన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.వరుసగా ఓటమిని అంగీకరించలేకనే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్కస్సుతో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా సేవలందించిన మీరు అసభ్య పదజాలంతో దూశించడం పై తప్పుబాట్టారు. సభ్య సమాజానికి మానవ విలువలను నేర్పించాల్సిందిపోయి, నోటికికొచ్చిన మాటలు మాట్లాడడం సరికాదన్నారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వీకరించలేక, ఓర్వలేని తనంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాజకీయ విలువలతో కూడిన సమాజాల్లో అన్యాయం జరుగుతున్న సంఘటనలు స్పందించి తనవంతుగా బాధ్యత వహించాలని హితువు పలికారు.ఈ సమావేశంలో ప్రముఖ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పరశురాం, కాంగ్రెస్ నాయకులు శివ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, తిరుపతయ్య, పలువురు ఉన్నారు.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లో వోల్టేజ్ సమస్య పరిష్కార దిశగా మార్గం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముదంగుల నరసింహ
- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం లో వోల్టేజ్ సమస్యను పరిష్కార దిశగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈ దివ్య, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వేదుల సునీల్ రెడ్డి, ఉప్పల కృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ రత్తిపెల్లి యాదయ్య, పెద్దగోని కిష్టయ్య, లైన్మెన్ కృష్ణారెడ్డి, మహ్మద్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా పైపులైన్ లీకేజీని పరిశీలిస్తున్న జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మదినాగుడా డివిజన్ పరిధిలోని మదినాగుడా ద్వారకా నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో మంజీరా పైపులైను పగిలి నీరు వృధా అవ్వడంతో తెలంగాణ జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ సంబంధిత హెచ్ యం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులకు తెలిపి మంజీరా పైపులైను లీకేజీని బాగు చేయించారు. ఈ కార్యక్రమంలో మదినాగుడా డివిజన్ తెలంగాణ జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ, హెచ్ యం డబ్ల్యు ఎస్ ఎస్ బి వర్కర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మామ మొగుదాల స్వామి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బుధవారం పరామర్శించారు.చైర్మన్ నివాసానికి వెళ్లి స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి,సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,సిపిఐ నాయకులు ఉడత రామలింగం,కొండూరు విప్లవ్,బద్దుల సుధాకర్, రండి నరసింహ, రెహమాన్, దాసరి మనోహర్, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నేల తల్లికి 'బయోచార్' సంజీవని!

**మట్టిలో కనుమరుగవుతున్న కర్బనానికి ప్రాణవాయువు.. నిస్సార భూములకు బయోచార్‌తో పునర్జీవం.**

హైదరాబాద్,ఫిబ్రవరి 25(క్రైమ్ మిర్రర్): మట్టి బతికితేనే మనిషి బతుకుతాడు. కానీ, ఆధునిక సాగులో మితిమీరిన రసాయనాల వాడకం వల్ల మన కన్నతల్లి లాంటి నేల నేడు విలవిలలాడుతోంది. ఒకప్పుడు చేత్తో తవ్వితే వానపాములతో కళకళలాడిన పొలాలు నేడు రాయిలా గట్టిపడుతున్నాయి. ఊపిరి ఆడని మట్టిలో జీవం నశిస్తోంది. ఈ నిశ్శబ్ద విపత్తు నుంచి భూమిని కాపాడి, మళ్లీ ప్రాణం పోయగల 'సంజీవని' మన కళ్లముందే ఉంది. అదే 'బయోచార్' పంట వ్యర్థాలను శాస్త్రీయంగా కాల్చి తయారు చేసే ఈ పదార్థం కేవలం ఎరువు మాత్రమే కాదు, అది నేలతల్లికి మనం ఇచ్చే ప్రాణవాయువు!



**మట్టిలో మాయమవుతున్న జీవం!**

ఆరోగ్యకరమైన భూమిలో సేంద్రియ కర్బనం కనీసం 1% ఉండాలి. కానీ ప్రస్తుత సర్వేల ప్రకారం అనేక ప్రాంతాల్లో ఇది 0.5% కంటే తక్కువకు పడిపోయింది. కర్బనం లేని నేల 'జీవం లేని మట్టి'తో సమానం. మనం ఎంత ఖరీదైన ఎరువులు వేసినా, ఎంత నీరు పెట్టినా మొక్కలకు అందవు. సూక్ష్మజీవులు నశించి, భూమి నిస్సారమైపోతోంది. ఫలితంగా పెట్టుబడి పెరుగుతోంది.. దిగుబడి తగ్గుతోంది. ఈ విషవలయాన్ని ఛేదించే అద్భుత శక్తి బయోచార్‌కు ఉంది..

**ఏమిటీ బయోచార్?**

బయోచార్ అంటే రసాయనం కాదు. వరి పొట్టు, పత్తి కట్టెలు, చెరకు పిప్పి, మొక్కజొన్న పిప్పి వంటి వ్యవసాయ వ్యర్థాలను ఆక్సిజన్ తగలకుండా నియంత్రిత పద్ధతిలో కాల్చి తయారు చేసే కర్బన పదార్థం. ఇది సాధారణ బొగ్గులా పూర్తిగా కాలి బూడిద అవ్వదు. ఇందులో వందల ఏళ్ల పాటు స్థిరంగా ఉండే గుణం ఉంటుంది. దీన్ని ఒకసారి నేలలో కలిపితే, అది తరతరాల పాటు భూసారాన్ని రక్షిస్తూనే ఉంటుంది.

**బహుళ ప్రయోజనాలు:**

నీటి సంరక్షణ: బయోచార్‌లో కోట్లాది సూక్ష్మ రంధ్రాలు స్పాంజీలా పనిచేస్తాయి. ఇవి వర్షపు నీటిని పట్టి ఉంచి, కరువు కాలంలోనూ పంటకు తేమను అందిస్తాయి. ఎరువుల పొదుపు : మనం వేసిన ఎరువులు భూమిలోకి ఇంకిపోయి వృథా కాకుండా బయోచార్ పట్టి ఉంచుతుంది. దీనివల్ల ఎరువుల వాడకాన్ని 20-30% వరకు తగ్గించుకోవచ్చు. సూక్ష్మజీవుల నివాసం : హితకారి బ్యాక్టీరియా, వానపాములకు ఇది సురక్షిత గృహంలా మారుతుంది. నేల గుల్లబారి వేర్లు బలంగా, లోతుగా విస్తరిస్తాయి. చౌడు నివారణ : గట్టిపడిన మరియు చౌడు పట్టిన భూములను సైతం క్రమంగా సాగుకు యోగ్యంగా మార్చే అద్భుత గుణం దీనికి ఉంది.



**రైతు స్థాయిలోనే తయారీ సులభం -**

దీని కోసం భారీ యంత్రాలు అవసరం లేదు. పొలం గట్టునే తయారు చేసుకోవచ్చు: నియంత్రిత దహనం : పాత ఇనుప డ్రమ్ములలో వ్యర్థాలను నింపి, గాలి తగలకుండా కాల్చాలి. పూర్తిగా బూడిద కాకముందే నీటితో ఆర్పాలి. యాక్టివేషన్ : తయారైన బయోచార్‌ను నేరుగా వాడకుండా జీవామృతం లేదా గోమూత్రంలో వారం రోజులు నానబెట్టాలి. అప్పుడే అది పోషకాలతో నిండి 'సూపర్ చార్జ్' ఎరువుగా మారుతుంది. వాడకం : ఎకరాకు 200500 కిలోలు దుక్కిలో కలిపితే సరిపోతుంది. ఇది ఒక దీర్ఘకాలిక పెట్టుబడి.

**ప్రభుత్వ చేయూత అవసరం**

పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోంది. దీనికి బదులుగా, వ్యర్థాలను బయోచార్‌గా మార్చడాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఉపాధి హామీ పథకంలో బయోచార్ యూనిట్లను చేర్చడం, ఎఫ్.పి.ఓ ద్వారా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రసాయనాలు తాత్కాలిక లాభాన్ని ఇస్తాయి, కానీ భవిష్యత్తును అంధకారంగా మారుస్తాయి. బయోచార్ అనేది మన నేల తల్లికి ఇచ్చే పునర్జన్మ. వ్యర్థాలే వనరులు అని గుర్తించి, సేంద్రియ సాగు దిశగా అడుగులు వేయడం నేడు అత్యవసరం..

జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25(క్రైమ్ మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పూస వీరస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్& క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ మెంబర్ సింగపంగా ప్రశాంతి రమేష్, మారగోని శంకర్ గౌడ్, మహమ్మద్ హర్షద్, బొమ్మర గోని రవి, రాసమల్ల వెంకటయ్య, రాసమల్ల సత్తయ్య, రాసమల్ల యాదగిరి, చెర్కా లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం...

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర మరియు వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ మరియు వెంకటేష్ తెలియజేశారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత మరియు బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని చిదిమిన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలి

**కుమ్మెర సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి**



గండిపేట(క్రైం మిర్రర్): నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో జాతరలో పనిబిడ్డను చంపి వారం రోజులు అయిన పాలకవర్గాలు ఎందుకు పట్టించుకోవడం లేదని రంగారెడ్డి జిల్లా సీపీఎం పార్టీ కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ పిల్లర్ బెడ్ వద్ద ప్లే కార్డ్స్ ప్రదరిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రుద్రకుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో ఐదు రోజుల క్రితం జాతరలో చిన్నారిని హత్య చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మెర జాతరలో దాడి చేయడమే కాకుండా రజక, దళిత కుటుంబాల మహిళలపై దాడి చేయడంతోపాటు చంటి పిల్లను హత్య చేసిన భూస్వామ్య దొరలు, పెత్తందారులు శ్రీనివాస్‌రెడ్డి, మధురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, దాడి చేసిన ఆలయ నిర్వాహకులపై తక్షణమే హత్యానేరం కింద కేసు నమోదుచేయాలని అన్నారు. వారిని అరెస్టు చేసి చిన్నారిని చంపిన ఘటన జరిగి వారం రోజులు దాటినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. కుమ్మెర సర్పంచ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, పోలీసులు బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా నిందితులిచ్చిన దరఖాస్తు ఆధారంగా దళిత కుటుంబంపై కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు. దాడి చేసిన పెత్తందారులు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో కేసును నీరు కార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఏద్దేవా చేసారు ఇప్పటికైనా దుండుగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు జంగన్న, సిపిఎం పార్టీ నాయకులు పార్వతి, కవిత, నాగరాజు, ఈశ్వర్, శ్యాంసుందర్, నోకియా నాయక్, నర్సింగ్ రావు, వెంకటేష్, నాగయ్య, మొగిలి కృష్ణ, మన్నెం, చంద్రశేఖర్, కపిట రాజు, వీర పోగు స్వామి తదితరులు పాల్గొన్నారు.